VISALAANDHRA, VIJAYAWADA. Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 114] విజయవాడ • 26-7-1965 సోమవారం [4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 00
మూడు మాసాలు	7 · 75	8 : 50
ఒక మాసం	2: 65	2 · 90

ఎగుమతులను పెంచాలని బెంగుళూరులో శ్రీ శాస్త్రి

బెంగుళూరు, జూలై 25

దేశం ఎగుమతులను అభివృద్ధిపరచి, అదే సమయంలో దేశం విదేశీ సహాయంపై ఎక్కువగా ఆధారపడవలసిన పరిస్థితిని తొలగించాలని ప్రధాని శాస్త్రి నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో అన్నారు.

కచ్‌రంగంలో భారతభూభాగంనుండి పాక్ సేనలసంపూర్ణనిష్క్రమణ

ఏ. ఐ. సి. సి. సమావేశంలో కచ్ ఒప్పందంపై ప్రకటన చేస్తూ ప్రధాని శాస్త్రి వెల్లడి

వియత్నాంలో విదేశీ జోక్యం తగదు

యుగోస్లావ్ పత్రికా విలేకరులకు ఇంటర్వ్యూలో ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూలై 24

విదేశాల జోక్యం లేకుండా తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునే అవకాశం వియత్నామ్ ప్రజలకు కల్గించాలని ప్రధాని శాస్త్రి యుగోస్లావియా పత్రికా విలేకరులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టంచేశారు.

వియత్నాం సమస్యను సైనిక పద్ధతుల ద్వారా పరిష్కరించడమనేది, ఆ సమస్యను, అందుకు సంబంధించిన పద్ధతుల్ని కలిసి రాజకీయ స్థాయిలో మాత్రమే పరిష్కరించుకోవాలని ప్రధాని శాస్త్రి ఇక్కడ పునరుద్ఘాటించారు.

ఫ్రీడ్రీకోవ్ ముగ్గురు యుగోస్లావియా పత్రికా విలేకరులకు శ్రీ శాస్త్రి ఇచ్చిన ఇంటర్వ్యూలో, వియత్నాంలో విదేశీ జోక్యం లేకుండా తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకొనే అవకాశం వియత్నామ్ ప్రజలకు కల్గించాలని ఆయన అన్నారు.

ఆ సమస్యకు సంబంధించిన అన్ని పక్షాలూ యుద్ధ పద్ధతులను నిలిపి వేయటానికి నిర్ణయించుకుంటే ఆ ప్రాంతంలో శాంతి స్థాపించబడగలదని శ్రీ శాస్త్రి చెప్పారు.

భారత ప్రధాని జూలై 28 న యుగోస్లావియాలో అధికార పర్యటన నిమిత్తం న్యూఢిల్లీనుండి బయలుదేరి వెళ్తారు. ఆర్థికపరమైన అంశాలతో తాము వియత్నాం సమస్య గురించి చర్చించ గలమని శ్రీ శాస్త్రి చెప్పారు.

శాంతికాముక దేశాలన్నీ వియత్నాం యుద్ధం విస్తరించకుండా నిరోధించాలని కోరుకుంటున్నాయని, అందుకోసం ఆ దేశాలు కృషి చేస్తూనే వుంటాయని ఆయన చెప్పారు.

ప్రధాని శాస్త్రితో యుగోస్లావియా పత్రికా విలేకరులు యస్. రొగాచోక్ (టాన్‌జుగ్), రాడెన్‌కోవిక్ (డైలీ పొలిటికా), జెల్కోవిక్ (డైలీ పొలిటికా) ఇంటర్వ్యూ జరిపారు. ఇంటర్వ్యూ పూరి పాఠాన్ని నేడిక్కడి యుగోస్లావియా రాయబార కార్యాలయం విడుదల చేసింది.

భారత - యుగోస్లావియా సంబంధాలు

పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ భారత యుగోస్లావియా దేశాలు చారిత్రక అంతర్జాతీయ సమస్యలపై స్థూలంగా ఏకాభిప్రాయాన్ని కల్గివున్నాయని శ్రీ శాస్త్రి అన్నారు. ఉభయదేశాల సంబంధాలు అత్యంత సహృదయ పూర్వంగానూ, స్నేహ పూర్వకంగానూ వున్నాయని చెప్పి భవిష్యత్తులో ఈ సంబంధాలు ఇంకా దృఢతరం కాగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అధ్యక్షుడు టిటోతోనూ, ఇతర యుగోస్లావియా నాయకులతోనూ తాను జరపనున్న చర్చలు అత్యంత ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటాయని ఆయన చెప్పారు.

ధన్‌బాద్ వద్ద గని ప్రమాదం

7 గురి మృతి

ధన్‌బాద్, జూలై 24

ఆకస్మాత్తుగా కన్ను మూసినట్టుగా నేటి ఉదయం ధన్‌బాద్ సమీపంలోని ఒక గనిలో 7 గురు గని కార్మికులు మరణించారు.

ఉదయం 5 గంటలకు 34 మంది కార్మికులు గనిలో పనిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదపు ప్రదేశంలో 12 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

కన్నుమూసి తెరుచుకునేలోగా 7 గురు కార్మికులు పక్కకు దూకి తప్పుకున్నారు. మిగతా ఏడుగురు కింద పడిపోయారు. వారిలో 6 గురు అక్కడికక్కడే మరణించారు. మరొకరు అస్పత్రికి తీసికొని వెళుతుండగా మధ్యలో చనిపోయారు.

గనుల చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. ఎస్. అస్వీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కార్మికులు బొగ్గు త్రవ్వుతుండగా ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఆ ప్రమాద స్థలంలో పరిస్థితం పని నిలిపివేసారు.

ఈ గనిలో పనిచేస్తుండే కార్మికులు పని చేస్తున్నారు. నెలకు 18 వేల టన్నుల బొగ్గు త్రవ్వబడుతూంది.

గత ఆరుమాసాల్లో జరిగిన గని ప్రమాదాల్లో ఇది మూడవది.

సీనియర్ కాంగ్రెసువారు ప్రభుత్వ పదవులకు రాజీనామా చెయ్యాలి

శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదన

బెంగుళూరు, జూలై 24

సమాజ పదిసంవత్సరాలుగా ప్రభుత్వంలో పనిచేస్తున్న సీనియరు కాంగ్రెసు వాదులు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా యిచ్చి, కాంగ్రెసు సంస్థలో పనిచేయాలని కేంద్ర ఉక్కు - గనుల మంత్రి శ్రీ సంజీవ రెడ్డి నేడు తిరిగి విజ్ఞప్తి చేశారు.

1961 లో శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నప్పుడు రాజనగర్ ఎ.ఐ.సి.సి.లో యిదే విజ్ఞప్తి చేశారు.

తన పంథాలో ఆ సమావేశం అంగీకరించలేదని, తర్వాత శ్రీ కామరాజ్ అటువంటి ప్రతిపాదన చేయగా, చాలామంది సీనియరు కాంగ్రెసు నాయకులు తమ పదవులకు రాజీనామాయిచ్చి, కాంగ్రెసును అభివృద్ధి పరచుటకు తోడ్పడుతున్నారని తెలియజేశారు.

వెంటనే శ్యామ్‌నందన్‌మిశ్రా అనే ఒక సభ్యుడు లేచి సంజీవరెడ్డి ప్రతిపాదనను అంగీకరించి, యిప్పుడే మరికొంతమంది సీనియరు కాంగ్రెసువాదులను ప్రభుత్వం నుండి ఎడబాపు బయటకు పంపవాలని అడిగాడు.

సమావేశంలోని కొంతమంది నవ్వుకొంటూండగా, మిశ్రా తన ప్రతిపాదనను బలపరచనందుకు సంజీవరెడ్డి సంతోషం వెలిబుచ్చారు.

నాయకుల పదవీ వ్యామోహమే కాంగ్రెస్ దుస్థితికి కారణం

పార్టీ ఐకమత్యతా తీర్మానంపై ఎ. ఐ. సి. సి. లో జరిగిన చర్చలో పలువురిసభ్యులతీవ్రవిమర్శ

బెంగుళూరు, జూలై 24

రాష్ట్రీయమధ్య సామరస్యం, కాంగ్రెస్ సంస్థలో సౌహార్దం అనే అంశాలపై ప్రతిపాదించబడిన అధికార తీర్మానాలపై జరిగిన చర్చలో పాల్గొన్న అనేకమంది సభ్యులు నేడు కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. నాయకత్వ పదవీ వ్యామోహమే కాంగ్రెసు దుస్థితికి కారణమని పెక్కుమంది సభ్యులు విమర్శించారు. కామరాజ్ పథకం రాజకీయపు పెత్తుగడ అని విమర్శించారు.

దేశానికి ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించడానికి కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేసుకోవాలని, సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి వెనుదీయరాదని, కాంగ్రెసు నిర్మాణ వ్యవహారాలపై ఎ. ఐ. సి. సి. ముందు తీర్మానాన్ని ప్రవేశపెడుతూ మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. యన్. ఢేబర్ అన్నారు.

పనాజు, సమస్యలు కాంగ్రెసు సంస్థను విచ్ఛిన్నం చేయలేవని అన్నారు. అయితే, పార్టీ అంతర్గత సమస్యలను ఇరువురు సంతృప్తికరంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

కాంగ్రెసు పట్ల ప్రజలున్ను విశ్వాసం దృష్ట్యా, ప్రజలపట్ల, దేశంపట్ల కాంగ్రెసు ప్రత్యేక బాధ్యత గలదని తెలిపారు.

ఒక సంస్థలో అభిప్రాయభేదాలు పొడసూపడమే. కాని, అవి ప్రక్కదారి పట్టరాదని అన్నారు.

ప్రజా సమస్యలమీద అభిప్రాయభేదాలు హర్షదాయకమే, కాని వ్యక్తుల ప్రాతిపదికమీద అవి ఉండటానికి వీలులేదన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఈ తీర్మానాన్ని బలపరచ్తూ, స్నేహపూర్వకరణారంగం కాంగ్రెసువారిపరస్పరభేదాభిప్రాయాలు తొలగిపోవాలన్నారు.

ప్రధాని శాస్త్రి, కామరాజ్‌నాడార్‌లు వివిధ రాష్ట్ర కాంగ్రెస్‌లలో గల విభేదాలపరిష్కారానికి కృషిచేస్తున్నారని, అందుకు ఒక కమిటీని నియమించాలని సూచించారు. పరిస్థితి ఇప్పటికంటే ఇప్పుడు కాంగ్రెసులో చరిత్రలో అధ్వాన్నమైనదని కొనసాగింది.

ఎ.ఐ.సి.సి. విస్తృత సమావేశం తప్పనిసరి అవసరమని, ఇందుకు ఎ.ఐ.సి.సి. సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఎ.ఐ.సి.సి. సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరుతూ హైదరాబాద్ మార్కెట్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. కె. వ్యాసు నేడొక ప్రకటన చేశారు.

మద్రాసు జిల్లాకు కలరా ప్రమాదం

కలెక్టర్ ప్రకటన

మద్రాసు, జూలై 25

మద్రాసు జిల్లాను కలరా ప్రమాదానికి గురవుతున్న ప్రాంతంగా జిల్లా కలెక్టర్ నేడొక ప్రకటన గావించారు.

శ్రీ సుందరయ్య ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, జూలై 24

శ్రీ సుందరయ్యగారిని పదిహేనురోజుల పెరోల్‌పై ప్రభుత్వం నేటిరాత్రి విడుదల చేసింది.

శ్రీ సుందరయ్యగారిని నేటి రాత్రి 8 గంటకు కనకదుర్గ నాగయ్య, పుచ్చపుల కనయ్య, వంగులూరి కోటేశ్వరరావు, సి. రంగనాయకులు, లక్ష్మీనారాయణబాబారెడ్డి నాగార్జునసాగర్ వారు సుందరయ్యగారి విడుదల కోరుతూ, గుంటూరుపట్టణ కమ్యూనిస్టు కమిటీ నేడొక తీర్మానం చేసింది.

ప్రధానికి, హోంమంత్రికి శ్రీ భూపేష్‌గుప్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 24

శ్రీ సుందరయ్యను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త నేడు ప్రధాని శ్రీ శాస్త్రి, హోంమంత్రి నందాలకు విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుతం శ్రీ సుందరయ్యగారి పరిస్థితి ఒకటే సరిపోదని, ఆయన ఆటంకం, స్నేహితుల నిరంతర పరిచర్యలు ఆయనకు అవసరమని శ్రీ గుప్తా తన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ సుందరయ్యగారిని వెంటనే విడుదల చేయాలని, శ్రీ యుతులు యస్. మోహన్ కుమారమంగళం, విశ్వనాథ్, కె. వెంకటప్పయ్య, దయాల్ కపూర్‌గార్ల అభ్యర్థనలూ ప్రకటించింది కాబట్టి వారినికూడా విడుదలచేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు డి. భట్టాచార్య, యస్. యం. బెనర్జీలు టెలిగ్రాములు పంపారు.

పోలీపార్టీ నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 24

శ్రీ సుందరయ్యగారిని వెంటనే విడుదల చేయాలని, తద్వారా ఆయన వైద్యంలోపం లేకుండా చూడవలసిందిగా కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్త నేడు ప్రధాని శ్రీ శాస్త్రి, హోంమంత్రి శ్రీ నందాలకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం శ్రీ సుందరయ్యగారి పరిస్థితి ఒకటే సరిపోదని, ఆయన ఆటంకం, స్నేహితుల నిరంతర పరిచర్యలు ఆయనకు అవసరమని శ్రీ గుప్తా తన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ సుందరయ్యగారిని వెంటనే విడుదల చేయాలని, శ్రీయుతులు యస్. మోహన్ కుమారమంగళం, విశ్వనాథ్, కె. వెంకటప్పయ్య, దయాల్ కపూర్‌గార్ల అభ్యర్థనలూ ప్రకటించింది కాబట్టి వారినికూడా విడుదలచేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు డి. భట్టాచార్య, యస్. యం. బెనర్జీలు టెలిగ్రాములు పంపారు.

పార్టీ ఐక్యతా తీర్మానానికి ఎ.ఐ.సి.సి. ఆమోదం

బెంగుళూరు, జూలై 25

కాంగ్రెస్‌పార్టీలో ఐక్యతపై ఒక తీర్మానాన్ని ఎ.ఐ.సి.సి. నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

నేటి ఉదయం 10 గంటల తర్వాత ఈ తీర్మానంపై చర్చ ప్రారంభమైంది.

శ్రీయుత కాంతా కోటా (మహారాష్ట్ర) ప్రసంగిస్తూ, ఈ నాడు కాంగ్రెసు వాదులు సంస్థను అంటిపెట్టుకొని వున్నారంటే అందుకు స్వాతంత్ర్యోద్యమ కాలపు సంస్కారాలవల్ల కాదు, అలా అంటిపెట్టుకొని ఉన్నందువల్ల వచ్చిన దొరకే

(మిగతా 8 వ పేజీలో)

నాయకుల గద్దె కిడాలాడాలని తెలుగోవాలని కోరారు.

పెచ్చు పెరిగిన పదవీ వ్యామోహం

రామనేనిక్ మిశ్రా (ఉత్తర ప్రదేశ్) మాట్లాడుతూ ఐక్యతలోపానికి విజ్ఞప్తి సామాజికాన్గ్రెస్ వ్యాక్తి కారణాలు. నాయకులు చేయాలని నవరణ ప్రతిపాదించారు.

నాయకుల అధికార వ్యామోహమే కాంగ్రెస్‌లో వీరికలకు కారణమని ఆయన విమర్శించారు. అధికారంలోకి రాగానే నాయకులు తమ రాజకీయప్రత్యర్థుల్ని హత్య చేయించడానికి వెనుకాడుతున్నారని విమర్శించారు. కామరాజ్ పథకం పరకు రాజకీయ ఎత్తుగడగా పరిణమిస్తున్నదని.

గాంధీకి ఏమి చెప్పారో దాని అనుసరించాలి. కాని నేడు నాయకుల పద్ధతి వేరు. ఒకవేళ చెప్పమన్నారని చేయడం వీరికి అలవాటు. నాయకులు తమ విధానాలను మార్చుకోకపోతే పార్టీకి మోక్షంలేదని హెచ్చరించారు.

శ్రీ యస్. కె. పాటిల్ మాట్లాడుతూ, అధికారంలోవున్న వారికోసం కాంగ్రెసు పార్టీ ఐక్యతను దెబ్బతీయరాదని చెప్పారు.

దేశరక్షణ పాటవం

మన దేశం తన స్వతంత్రాన్ని రక్షించుకోవడానికి కృతనిశ్చయమై వుంది. మన రక్షణ పాటవాన్ని నిర్విరామంగా పెంపొందించుకుంటున్నాం. అయినా ప్రమాదకారి శక్తుల బారినుండి మన విజ్ఞానాన్ని సవరించుకోవలసిన అవసరం లేదు అని ఆయన చెప్పారు.

తన యిటీవలి విదేశ పర్యటన అనుభవాన్ని ప్రస్తావించి, తనకు సర్వత్రా హృదయపూర్వకంగా, మైత్రీ పూర్వకంగా అయిన స్వాగతం లభించిందనీ, భారతదేశం పట్ల సర్వత్రా ఆసక్తిగల సుహృద్భావం వ్యక్తమైనట్టుగా అయన చెప్పారు.

ఆస్ట్రేలియా సభ

ఆస్ట్రేలియా దేశాల మహాసభ గురించి ప్రస్తావించి అయన ఆ సభలోకన తిరిగి ఆస్ట్రేలియాలోనే పర్యటించవలసిందని, ఆ సభలో సాధ్యమైనన్ని హెచ్చు దేశాలకు ప్రాతినిధ్యం వుండగలదని చెప్పారు.

దేశరక్షణ పాటవం

మన దేశం తన స్వతంత్రాన్ని రక్షించుకోవడానికి కృతనిశ్చయమై వుంది. మన రక్షణ పాటవాన్ని నిర్విరామంగా పెంపొందించుకుంటున్నాం. అయినా ప్రమాదకారి శక్తుల బారినుండి మన విజ్ఞానాన్ని సవరించుకోవలసిన అవసరం లేదు అని అయన చెప్పారు.

తన యిటీవలి విదేశ పర్యటన అనుభవాన్ని ప్రస్తావించి, తనకు సర్వత్రా హృదయపూర్వకంగా, మైత్రీ పూర్వకంగా అయిన స్వాగతం లభించిందనీ, భారతదేశం పట్ల సర్వత్రా ఆసక్తిగల సుహృద్భావం వ్యక్తమైనట్టుగా అయన చెప్పారు.

పెకింగ్‌లో బర్మా ప్రధాని

చైనాలో వారంరోజులపాటు అధికార పర్యటన

పెకింగ్, జూలై 24

బర్మా ప్రధాని జనరల్ నెవిన్, చైనాలో అధికారికపర్యటనకు నేడిక్కడకు వచ్చారు. ఎయిర్‌పోర్టులో చైనా ప్రధాని చౌ ఎన్-లై ప్రభృతులు అయనకు స్వాగతమిచ్చారు.

జనరల్ నెవిన్ చైనాలో ఒకవారంరోజుల పాటు వుంటారు.

గత మాసంలో ఆస్ట్రేలియాలో జరగవలసిన ఆస్ట్రో-ఆసియా సహకార సంస్థ సమావేశం మిలా ఉగాండా, పోలారియా దేశాల నాయకుల పెకింగ్ వచ్చి వెళ్ళారు.

బర్మానాయకుని గౌరవార్థం లీషావోచి నేడొక విందు చేశారు. విదేశాల్లో మన పరిస్థితి గురించి అనేక ప్రజల అభిప్రాయాలను మన్నించడం ఒక్కటే మార్గం. శాంతి సుప్రతిష్ఠులంటూ అమెరికా అనుకున్న నాటకాన్ని గట్టిగా ప్రచురించాలి. ఒక కోటి 40 లక్షలమంది వియత్నాంప్రజలు అమెరికాను గట్టి దెబ్బలు తిన్నారు. అమెరికాను పెద్ద సంక్షోభంలో పడవేశారు" అని యీ విందులో ప్రసంగిస్తూ లీషావోచి చెప్పారు.

రెండోసారికామరాజ్ ఎన్నికకు వీలుగా తీర్మానం: మొరార్జీ నిరసన

బెంగుళూరు, జూలై 25

కాంగ్రెస్‌అధ్యక్షకార్యదర్శులు ఎవరూ రెండు దఫాలకు మించి ఆయా పదవులకు ఎన్నిక కావడానికి వీలుండనంత మేరకు రాజ్యాంగపు ఇచ్చే అధికారాన్ని కార్యవర్గానికి యివ్వాలంటూ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చౌహాన్ యీ రోజు ఎ.ఐ.సి.సి. సభలో ఒకతీర్మానం ప్రతిపాదించారు. ఈతీర్మానాన్ని బెంగాల్ ముఖ్యమంత్రి బలపరిచారు. మాజీకేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వ్యతిరేకించారు.

"నా అంతరాత్మ పుస్తకపు నుడుపులో లేదు, అందుకే నేను ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాను." అని ఆయన చెప్పారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాలనే నిర్ణయం యీ రోజు ఉదయం జరిగిన కార్యవర్గం సమావేశంలోనే తీసుకున్నారు.

కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు రెండు దఫాలకు మించి ఆ పదవులకు ఎన్నిక కావడనే నిర్ణయం 1958 లో హైదరాబాద్‌లో జరిగిన ఎ.ఐ.సి.సి. సభలో తీసుకోవటంజరిగింది.

ముప్పై ఆయిదేండ్లుగా నేను కాంగ్రెస్‌లో వున్నాను. కార్యవర్గ తీర్మానాన్ని ప్రతిపాదించే లాంటి "అసాధారణకార్యం"కు నేను పాల్పడ్డం యిదే మొదటిసారి అని శ్రీ దేశాయ్ అయన చెప్పుకున్నారు.

ఈ తీర్మానంవల్ల పంథకు దాలా నష్టం జరుగుతుంది. నా మిత్రులూ, హితులూ.

నన్ను యీ తీర్మానాన్ని వ్యతిరేకి రవద్దని దాలా దాలా నచ్చజెప్పారు. అయినా నేను నా అంతరాత్మవాణిని కాదనలేకపోయానుఅని ఆయన చెప్పుకున్నారు.

మొరార్జీ ముఖాముఖి

బెంగుళూరు, జూలై 24

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఒకే వ్యక్తి రెండు సార్లు ఎన్నిక కావాడన్న నిషేధాన్ని రద్దుచేయాలని సూచించే అనధికార తీర్మానానికి కాంగ్రెసు కార్యవర్గం ఆమోద ముద్ర వేసే నేపథ్యాన్ని అధిష్ఠానవర్గంనుండి తప్పుకోగలుగని శ్రీ మొరార్జీ, జగజీవన్‌రామ్ లిద్దరూ బెదిరిస్తున్నట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు కార్యవర్గం విన్న ఈఅనధికార తీర్మానాన్ని తిరస్కరించనట్లయితే, అత్యధిక పక్షుడు దీనికి సుముఖతను వ్యక్తం చేశారనీ, కాని, శ్రీ మొరార్జీ, శ్రీ జగజీవన్‌రామ్ లిద్దరు మాత్రం గట్టిగా వ్యతిరేకించారనీ తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శి పదవులకు తమకుగా రెండుసార్లు ఎన్నికయ్యే వద్దతని నిషేధిస్తూ 1958 లో హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెసు సంప్ర తీర్మానించింది.

అమెరికా విమానం కూల్చివేత

పారిస్, జూలై 24

నిన్న ఒక అమెరికా యుద్ధ విమానం ఉత్తర వియత్నాంలో కూల్చివేయబడిందని నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఇప్పటికే 64 ఆగస్టు 5 నుండి ఉత్తర వియత్నాంలో కూల్చివేసిన అమెరికా విమానాల సంఖ్య 398 అని హనోయ్ వార్తలిస్తున్నది.

ఉ. వియత్నాంపై అమెరికా విమాన దాడులు

సైగాన్, జూలై 24

హనోయ్‌కి వాయవ్యదిశగా 55 మైళ్ళ దూరంలో వున్న మందుగుండు ఫ్యాక్టరీపై అమెరికా విమానాలు బాంబులు వేశాయి.

ఆగ్నేయంలోని అనేక భవనాలను తమ విమానాలు బాంబులు వేసి ధ్వంసం చేశాయని అమెరికా సైనికాధికారి ఒకరు ప్రకటించాడు.

ఉత్తర వియత్నాం మందు సామాగ్రి గిడ్డంగులపై అమెరికా విమానాలు తరచూ దాడులు సాగిస్తూనేఉన్నాయి. అయినా, ఇంతకు ముందెన్నడు ప్రేయడు వచ్చారా ఫ్యాక్టరీపై దాడి జరుగలేదని అమెరికా సైనికాధికారులు తెలుపుతున్నారు. దాడి జరిపిన విమానాలు క్షేమంగా తిరిగి వచ్చిందీ లేనిదీ ఇంకా తెలియవలసి వుంది.

హనోయ్‌కి వాయవ్య దిశగా 60 మైళ్ళ దూరంలో మందుగుండు గిడ్డంగులపై కూడా బాంబులు వేసి నష్టాన్ని కలిగించారనీ, 10 భవనాలను ధ్వంసం చేశాయని అమెరికా అధికారులు చెప్పుతున్నారు.

దక్షిణవియత్నాంలో వియట్‌కాంగ్ దళాలు కేంద్రీకరించి ఉన్నాయని అనుమానం గల ప్రాంతాలపై కూడా బాంబులు వేశామని వారు చెప్తున్నారు.

దానాంగ్ సమీపంలో వియట్‌కాంగ్ దళాలు తమ సైన్యాలపై తీవ్రమైన దాడి చేస్తాయని అయితే ఆ దాడిని త్రిప్పికొట్టగలిగామని అమెరికా అధికారులు చెప్తున్నారు.

గోవా సమస్యపై నిర్ణయం వాయిదా

బెంగుళూరు జూలై 25

ఢిల్లీలోనిగే కాంగ్రెసు పార్లమెంటరీపక్ష సమావేశంలో గోవా భవిష్యత్తుపై తుది నిర్ణయం చేస్తామని పనా నేడు ఉదయం ఎ. ఐ. సి. సి సమావేశంలో తెలియ జేశారు.

కేంద్రప్రాంగెసు పార్లమెంటరీపక్ష నిన్న రాత్రి యిక్కడ గోవా సమస్యపై సమావేశమై, తిరిగి ఢిల్లీలో సమావేశం అవసరాలని నిర్ణయించారు. తేదీ నిర్ణయించలేదు.

గంటన్నర పేపు జరిగిన ఆ సమావేశంలో గోవా సమస్యపై మరుసు ముఖ్యమంత్రులు ఎ. సి. నాయక్, నిజలింగప్ప, బిజూపట్నాయక్, మెహతా, గోవా ఎ. సి. సి. నాయకులు పురుషోత్తం కాకోడ్కర్ తమ తమ దృక్పథాన్ని తెలియజేశారు.

ప్రధాని శాస్త్రిగారు సమావేశానికి హాజరయ్యారు.

గోవా సమస్యపై చర్చ నిర్ణయానికి కట్టుబడి పుచ్చారని బిజూపట్నాయక్ మెహతా చెప్పినట్లు తెలుస్తోంది. గోవా, కశ్మీరు, డామన్‌లను యిరుగు రాష్ట్రాలతో విలీనంచేయాలని ఎన్నడు నిర్ణయం తీసుకున్నవట్టికి వాటిని సమీప రాష్ట్రాలతో మాత్రమే విలీనం చేయాలని చెప్పినట్టు కూడా తెలుస్తోంది.

గోవా ప్రస్తుత పరిస్థితిని నెహ్రూ హోమీ మేరకు అనవసరమే అట్టిపెట్టాలనీ, అవసరమైతే ఏమార్గం వెతుక్కు తగినదని కూడా, ప్రధాన ముఖ్యమంత్రి పాటిల్ దోష్టసమావేశంలో చెప్పినట్టు శ్రీ కాకోడ్కర్ పత్రికలవారికి చెప్పారు. గోవా భవిష్యత్తును ఎన్నికలద్వారా తేల్చాలని, ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలి ఏవైనా సరే వస్తే అనుసరించాలని తాము దోష్ట సమావేశంలో తెలియజేసినట్లు అయన చెప్పారు.

వారు తమ అభిప్రాయాన్ని ధైర్యంగా తెలియజేశారనీ, చేయవలసిన పని మాత్రమే జరిగిందనీ దోష్ట సమావేశంనుండి వస్తూ శ్రీ జగజీవన్‌రాం తెలియజేశారు.

దోష్ట సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షులు, ప్రధాని, మొరార్జీదేశాయి, జగజీవన్‌రాం, శ్రీయుత ఇందిరాగాంధీ, యస్. కె. పాటిల్, వై. బి. చౌహాన్, ఫకరుద్దీన్ అలీ అహమ్మద్, హోంమంత్రి, హోం మంత్రి జి. యల్. నందా ప్రత్యేకాహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు.

ఫ్రెంచి పారిశ్రామిక వేత్తలతో ఆస్ట్రేలియా ఒప్పందం

పారిస్, జూలై 24

తన స్వంతమైన పరిశ్రమను నిర్మించడానికి ఆస్ట్రేలియా ఫ్రాన్సుతో ఒకసహకార ఒప్పందానికు తుదిపుచ్చుకుంది. ఆస్ట్రేలియా పరిశ్రమల మంత్రి తెలియజేశారు.

ఫ్రాన్సు పారిశ్రామికవేత్తలకీ, ఆస్ట్రేలియా దేశానికి మధ్యజరిగిన యీ ఒప్పందానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు.

గుల్బర్గాలో కిరసనాయిలు ధర పెరుగుదల

గుల్బర్గా, జూలై 24

అరకిలోమీటరు దూరమూ దాటా పెరిగి వేసవం మూలంగా యిప్పుడు సామాన్య మానవులకి జీవితం దుర్భరమైపోతూంది. కిరసనాయిలు చిల్లర వర్తకులు 60 పైసలుండి 80 పైసల వరకు అమ్ముతున్నారు. దీనికి సరాసరి ప్రజలు క్యూలో పడిగాపులుపడి నిత్య జీవనానికి వస్తున్నారు.

విశాలాంధ్ర

రాష్ట్రాలమధ్య విభేదాలు సృష్టించిందెవరు ?

అర్థంలేదొంగ జనసమూహంలో కలిసిపోయి "దొంగ, దొంగ" అని కేకలు వేస్తూ ప్రజల దృష్టిని మళ్ళించి, తప్పించుకొని పోవడం కొత్త ఎత్తు కాకపోయినా చెబుతూనేవుంది; దొంగ తప్పించుకొని పోతూనే వున్నాడు.

రాష్ట్రాలమధ్య వివాదాలను పరస్పర సంప్రదింపులద్వారా సమరసంగా పరిష్కరించుకో వలసిందిగా ఔరంగుపూరు ఎ.ఐ.సి.సి. సమావేశంలో పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తులు చేయడంలో కూడ కాంగ్రెస్ అగ్రనాయకులు సరిగ్గా ఇదే ఎత్తు వేశారు. కాని చర్చల సరళి చూస్తే ఇది పూర్తిగా నెగ్గినట్లు కనిపించదు.

కాంగ్రెసు సమైక్యతను సంబంధించిన తీర్మానంపై చర్చలో ఒకరు మాట్లాడుతూ "కాంగ్రెసులోని సాదారణసభ్యులకంటే సమైక్యతా సాధన అవశ్యకతను గురించి నాయకులకు విజ్ఞప్తిచేయడం మంచిది" అని అన్నారట.

కాంగ్రెసు సంఘంలో ఐక్యతాసాధన కేవలం ఆ పార్టీ ఆంతరంగిక విషయం కాబట్టి ఆ విషయం మేము తడవడంలేదు అయితే, జాతీయ సమైక్యతా సాధన యావత్ భారత జాతికి సంబంధించిన సమస్య. కాబట్టి అందులో కాంగ్రెసుపార్టీ, ముఖ్యంగా ఆ పార్టీ అగ్రనాయకులు నిర్వహించిన పాత్ర ఏమిటని ప్రశ్నించేహక్కు ప్రతి ఒక్కడికీ వుంది.

స్వాతంత్ర్యోద్యమంనుండి మనకు సంక్రమించిన వారసత్వంతో జాతీయ సమైక్యతాభావం ఒకటి. స్వాతంత్ర్యోద్యమంకొనసాగిన అర్ధశతాబ్దకాలంలో ఆసేతు హిమాచల పర్యంతం సమైక్యతాభావం క్రమంగా ప్రజల్లో వేళ్లూనిందనే విషయం ఎవరూ కాదనలేరు

అటువంటి సమైక్యతా భావానికి దోహదం చేసే జాతీయ పునరుజ్జీవనానికి ప్రాతిపదిక వేయకపోగా, నేడు వివిధ రాష్ట్రీయుల మధ్య, వివిధ భాషలవారి మధ్య వివిధ కులాలు, మతాలవారి మధ్య విద్వేషాలు పెచ్చరిల జేస్తూ ఉన్నది కాంగ్రెసు అగ్రనాయకులు కాదా ?

భాషా ప్రాతిపదికపై రాష్ట్ర పునర్విభజన జరగాలనే ప్రజా వాంఛ ఈనాటిదికాదు. స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా భాషారాష్ట్రోద్యమం కూడా పెంపొందింది కాని పొట్టి శ్రీరాములు వంటికాంగ్రెస్‌వాదీ అనేకమందిఆంధ్ర యువకులూ ప్రాణాలర్పిస్తే కాని భాషా రాష్ట్రాలు ఏర్పరచడాని కాంగ్రెస్ అగ్రనాయకత్వం సిద్ధంకాలేదు. భాషా రాష్ట్రాల పునర్విభజనలో కూడా ఒకే జాతీయమైన సమైక్యనాయక పద్ధతి అనుసరించవందువల్లనేగాదా ఈనాడు ఆంధ్ర ఒరిస్సాల మధ్య, మహారాష్ట్ర మైసూరుల మధ్య బెంగాల్, బీహారుల మధ్య సరిహద్దు సమస్యలు రేకెత్తి రాజుకొంటూ వుండడం.

ఏ సమస్యను దృష్టిలో పెటుకొని ఎ.ఐ.సి.సి. నేడు అంతర్రాష్ట్రీయ సామరస్య సాధనపై తీర్మానాన్ని చేయవలసి వచ్చిందో ఆ గోవా సమస్య ఉత్పన్నం కావడానికి కారణం కాంగ్రెస్ నాయకత్వం కాదా? భాషా ప్రాతిపదికదృష్ట్యా చూచినా, గతఎన్నికలలో ప్రజలిచ్చిన తీర్పు దృష్ట్యా చూచినా గోవాను మహారాష్ట్రలో ఏనాడో విలీనం చేయవలసివుండగా అందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిరాకరించడం, పదేళ్ళవరకు గోవా విలీనీకరణ సమస్యను లేవనెత్తరాదని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు రహస్యంగా తీర్మానించడం ఆ విషయం శ్రీ పాటిల్ బయట పెట్టడం. శ్రీ చవాన్, పాటిల్ తర్జన భర్జనలు మొదలగు సంఘటనలను ఒకసారి వెనుదిరిగి చూచుకొంటే రాష్ట్రాల మధ్య విభేదాలను అధికార పార్టీ అగ్ర నాయకులే ఎలా పోహదం చేస్తూ వచ్చారో స్పష్ట మవుతుంది.

ప్రాంతీయ భాషల అభివృద్ధి పట్టుకుమించరాని ఉపేక్ష వహించడంద్వారా నేమి, హిందీని సంధాన భాషగా ప్రవేశపెట్టడంలో దుర్గర్వంతో వ్యవహరించడం ద్వారానేమి దక్షిణ రాష్ట్రాలలో ముఖ్యంగాతమిళనాడులో హిందీ వ్యతిరేకోద్యమం వ్యాపించి జాతీయ సమైక్యతకే ప్రమాదం తెచ్చింది కాంగ్రెసు అగ్రనాయకత్వం కాదా ?

ఈనాడు అనేక రాష్ట్రాల మధ్య నదీ జలాలు, విద్యుచ్ఛక్తి పంపిణీపైన ఉమ్మడి ప్రాజెక్టుల నిర్మాణంపైనా విభేదాలున్నాయి. ఉదాహరణకు: ఆంధ్ర - మహారాష్ట్రల మధ్య కృష్ణా గోదావరి జలాల పంపిణీపై ఏర్పడిన వివాదం ఏళ్ళతరబడి అలాగే నానుతూ వుంది ఉభయరాష్ట్రాలలోను. కేంద్రంలోను కాంగ్రెసే అధికారంలో వుంది ఈ సమస్యను సమరసంగా, సత్వరంగా పరిష్కరించుకోవడానికి యే స్థైర్యపు లడ్డుపడ్డారు ?

రాష్ట్రాలమధ్య విభేదాలు తలఎత్తడానికి మరొక్క కారణం పరిశ్రమల స్థాపనకు స్థలం నిర్ణయించడంలోనూ పక్షపాతికా నిధులను కేటాయించడంలోనూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రాల మధ్య గల అసమానతలను ఆయా రాష్ట్రాల సహజసంపద మొదలగు విషయాలను దృష్టిలో పెటుకోకుండా కొన్ని రాజకీయమైన ఒత్తిళ్ళకు బిడాపెట్టుబడిదారీ ముఠాలపలుకుబడికి లొంగై కేంద్రం ఈ విషయంలో కొన్ని ప్రత్యేక రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇవ్వడంవల్ల ఆంధ్ర, కేరళ మొదలగు రాష్ట్రాల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి వ్యాపించింది నాల్గవ ప్రణాళికలో ఉక్కు ఫ్యాక్టరీలాంటి అనేక పారిశ్రామిక ప్రాజెక్టులు కాంగ్రెసు అగ్రనాయకుల చేతులో రాజకీయ ప్రాజెక్టులుగా మారి ఇరుగు పొరుగు రాష్ట్రాలమధ్య వైమనస్యాలకు దారి తీస్తున్నాయి. ఎ.ఐ.సి.సి. వేదిక నుండి కాంగ్రెస్ కార్యకర్తలకు హితబోధలు చేస్తున్న అగ్రనాయకులలో ఎవరెవ్వరికి ఇందులో ఎంత పాత్ర ఉందో ప్రజలకు తెలీదా ?

దక్షిణాది రాష్ట్రాలవారంతా సమైక్యంగా వుండాలని గతంలో ఒక కాంగ్రెసు నభలో నినాదమిచ్చి తమ పదవులు పదిలపరచు కొనేందుకై దక్షిణాది - ఉత్తరాది రాష్ట్రాలనే విభేదాన్ని లేవనెత్తిన శ్రీ సంజీవరెడ్డి వంటివాళ్ళు తూర్పు బెంగాల్ ఒరిస్సా, బీహారు రాష్ట్రాల కాంగ్రెసు నాయకుల సమావేశాలు ఏర్పాటుచేసి కాంగ్రెసు అధ్యక్షపదవి కోసం ఒక గుడు గూడుపుంజాలజిరిపిన శ్రీఅతుల్యఘోష్‌వంటివాళ్ళుదేశైక్యతను గురించి రాష్ట్రాల మధ్య సామరస్యసాధనను గురించి, పదవీ త్యాగాన్ని గురించే చేసే ఉపన్యాసాలు పత్రికలకు ఎక్కువచ్చు గాక, ప్రజల మనస్సుకు ఎక్కడం కల్ల

ఇంతకూ వివిధ రాష్ట్రాల మధ్య రాజుకొంటున్న విభేదాలనేకం కాంగ్రెస్ అధిష్ఠానార్థంగా చలామణి అవుతున్న రాష్ట్ర కాంగ్రెసధ్యక్షులు పదవీ వ్యామోహంతో గోరంతలు కొండంతలు చేసిన కాదేమో.

వీటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినంత మాత్రాన అవి పరిష్కారం కావడం అసంభవం. రాష్ట్రాలమధ్య విభేదాలకు మూలకారణమైన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు విధానాలకు, మురా రాజకీయాలకు స్వస్తి జరగాలి. ఇదేదో తమ పార్టీ లేక తమ పార్టీ ప్రభుత్వ సమస్యగా కాక, జాతీయ సమస్యగా పరిగణించి జాతీయ సమైక్యతా సాధనకు తీసుకోవలసిన చర్యలను గురించి కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష స్థాయిలో చర్చలు జరపడం అవసరం.

కాంధిశీలపై పోలీసు లాఠీఛార్జి

ఉచిత సహాయం డిమాండుచేసిన నేరానికి

కలకత్తా, జూలై 24

తనకు యిచ్చే ఉచిత సహాయాన్ని వెంటనే యిస్తిందాలని డిమాండు చేస్తూ నిన్నటి నుండి కాళ్యాన్‌గడ్ కాంధీక శిబిరానికి చెందిన 100 మంది స్త్రీ పురుషులు స్థానిక బి.డి.ఓ. కార్యాలయం ముందు బైఠాయింపు జరుపుతున్నారు.

వారిని చెదరగొట్టేందుకు పోలీసులు యీరోజు లాఠీఛార్జీ చేశారు.

8 మంది స్త్రీ పురుషులను దెబ్బలు తగిలాయి నలగుర్ని అరెస్టుచేశారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర ఆహార సంక్షోభం

ఆహార వర్తకుల చేతి కీలుబొమ్మగా రాష్ట్ర ప్రభుత్వం

చేతులు ముడుచుకొని కూర్చున్న స్థితి

లక్నో, జూలై 24

రెండు మూడు రోజులుగా ఆకసం మబ్బులుపట్టి చినుకు పడుతూ వున్నా ఉత్తర ప్రదేశ్‌లో వర్షాభావం వలన కలగవలసిన నష్టం కలిగిపోయింది. ఖరీఫ్ పంటలో 50 నుండి 75 శాతంవరకు పోయింది. ఆమధ్య ఒక వర్షంపడినప్పుడు వేసిన విత్తనాలు కూడా తరువాతి అనావృష్టితో మాడిపోయాయి చెరకు కూడ కుర్ర ఎండిపోయింది ప్రజలకు అన్నం, పశువులకు గ్రాసం కొరతై రాష్ట్రమంతటా గగ్గోలు బయలుదేరింది.

రాష్ట్రంలో వున్న బియ్యంకొట్టా దాచివేయబడింది. కొద్దివారాలక్రితం రాష్ట్రంలోని ధాన్య వర్తకులు తమ మిత్రుడైన ఆహారమంత్రి శ్రీ నెగీ కోరికమీద కొంతధాన్యం ప్రభుత్వానికి అమ్ముతామన్నారు. కాని ఇన్నాళ్ళు తమ వద్ద ఏమీ లేదనేశారు.

ముతక రకాలతో సహా ఆహార ధాన్యాల ధరలన్నీ పెరిగిపోయాయి. ముందు ఏం చెయ్యాలని మల్లగుల్లాలు ప్రారంభమైనాయి

దొంగనిలవ దారుల దొంగ వర్తకులకి అళ్ళకి నమ్ముకున్న ప్రభుత్వం వారి ఒత్తిడి మూలంగా ధాన్య నియంత్రణను వదులుకొంది. 50 వేలకు తక్కువ జనాభాగల పట్టణాలలోని దొంగ దుకాణాలను కూడా మూసి వేసింది. ఇన్నాళ్ళు ఏం చెయ్యాలో దానికే తెలియడం లేదు.

పల్లాలోని ఎరిస్టియలను గురించి దేశభాషా పత్రికలలో వస్తున్న వార్త లిక్కడ కొన్ని ఇస్తున్నాము:

"వర్షాలు లేకపోవడం, ధరలు పెరగడమూతో ఉత్తర ప్రదేశ్‌లోని తూర్పు జిల్లాలలో భయానక పరిస్థితులు ఎర్పడ్డాయి. ఇప్పుడిక ఖరీఫ్ పంట ఆశ ఎమీలేదు. వేసిన విత్తనం కూడా ధ్వంసమయింది. చెరకు నీరులేక దేనుకు మీదనే ఎండిపోయింది. ఇప్పుడేకో పెద్ద సమస్యవుంది, పశుగ్రాసం. గడ్డి. వెనగా కాకపోవడంచేత అదికూడా కరువుగానే వుంది.

"పిల్లాంటికి పరిణామంగా వస్తువుల ధరలు పట్టపగలూ లేకుండా పెరిగిపోతున్నాయి. ప్రతిదీటా పెరుగుతున్న ధరలు ఎప్పుడూ వున్నాయి ఇంకా ఎక్కువ అవుతున్నాయి."

(అక్టో. జూలై 16)

మరొక ప్రాంతంనుండి ఆ పత్రిక విలేకరే మరొకరు ఈ విధంగా వ్రాస్తున్నారు:

'ఇమారియా ప్రాంతం అంతటా గగ్గోలు పుట్టింది, వర్షాలు లేక పేసిన విత్తనం మాడిపోయింది. పండం లీహూ చేలలో చెరకు ఎండిపోయింది. పశుగ్రాసం రైతులకు పెద్ద సమస్య అయిపోయింది.

"వర్షంలేదని మిర్జాపూర్ ప్రాంతంలో చాలా భాగాల నుంచి స్త్రీలు పశువులను కట్టుకొనిచేలదున్నుతున్నారనినేనుమీదకొస్తున్నవిల్లు వానదేవుడి ప్రార్థిస్తున్నారనీ వార్తలు వస్తున్నాయి. ఏమయినా చినుకేపడడం లేదు."

(జూలై 16)

రాష్ట్రంలోని పట్టణ జిల్లాలలోనూ ఈ ఏడాది ఇదే పరిస్థితి మీరట్, బులంద్‌షహర్ అలిఘర్, మొరాదాబాద్ బిజ్‌నూర్, రాంపూర్ మొదలైన జిల్లాలు రాష్ట్రంలోకెల్లా నీటిపారుదల సౌకర్యాలు కొద్దివి వున్నవి. ఈ ఏడాది అక్కడ కూడా ఇతరత్రావున్న ఎరిస్థితే.

కొన్నిచోట్ల ఖరీఫ్‌లో 50-75 శాతమే కాదు-మూటికి నూరుపాళ్ళూ ధ్వంసమయిందని కొందరంటున్నారు.

రాష్ట్రంలోని ప్రతి 'ఘడీ'నుండీ ఒక్కటే వార్త- ధరలు పెరుగుతున్నాయి కందులు, పెసలు, మినుములు. వేరుసెనగచానె,నువ్వులు మూడో రెట్లు ధరలు పెరిగిపోయాయి. హోల్ సేల్ మార్కెట్‌నుంచి 'ఆహార ధాన్యాల ధరలు పెరుగుతూనే వున్నాయి." అని వార్త.

రాష్ట్రంలో నూపాతాలలో కిలో సన్నబియ్యం రూపాయి ధరకు అమ్ముతుంది. గోధుమ ధర క్వింటాల్‌కు 10 నుంచి 14 రూపాయల వరకు పెరిగింది, బియ్యానికి 10 నుంచి 16 రూపాయలవరకూ పెరిగింది. అరహరి కిలోగ్రాముకి 20 నుంచి 30 పైసలు పెరిగింది.

ఇటీవల ఆహారమంత్రి శ్రీ నెగీ పెద్ద పెద్ద ధాన్యం వ్యాపారులసమావేశపరిచి,తనకు సహాయపడవలసిందిగా కోరారు. 'మీ బిరుదు నాకు తెలుసు. నా వుద్యోగం ఊడిపోకుండ గారు. కాని నా మాట వినకపోతే మీ మళ్ళీ జైళ్ళలో పెట్టిస్తా. కనీసం నాఅధికారం పోయేవరకూ ఎక్కడకు దవలకు వుండండి" అని బెదిరించారు.

అసలు నెగీమే వాళ్ళ మనిషి. అయితే వాళ్ళకి అనుకున్న పెద్ద పదవులోవున్న వారినున్నవుంది, కనుక ఆయనమాటా వాదాలు

ఇంత ప్రమాదకరంగా పరిస్థితులు వుంటే సర్వాధికారులుగా వుద్యోగి బృందం ఏలా వ్యవహరిస్తూంటో ఒక్క వుదాహరణ:

ఈ ఏడాది ఫిబ్రవరినెలలో కాన్పూరులో జీవన వ్యయసూచిక 744 పాయింట్లు వుంది. అప్పటినుంచీ ధరలు పెరిగిపోతూ వుంటే జూన్ నెలలో ఒక్కమారు 100 పాయింట్లు తగిచి 631 పాయింటే వున్నదని వారు దొంగ లెక్కలు తయారు చేశారు. ఈ సంక్షోభానికి వారు చూపే ఎరిష్కారం అది.

ఈ పరిస్థితులలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, స్థానిక శాఖలు నిరుపమానధిరిగానే దారవ తీసుకున్నాయి. ధైర్యంగా సంక్షోభాన్ని ఎదుర్కోవలసిందనీ, తక్షణ సహాయం కోసం పోరాడవలసిందనీ ప్రజానీకాన్ని హెచ్చరించింది సమితి పిలుపునిస్తున్నారు.

ప్రదేశ్ కార్యదర్శివర్గం శాసనసభ్యులు శ్రీ ఎస్. యస్. యూసుఫ్ అధ్యక్షతన ఈ నెల 16, 17 తేదీలలో సమావేశమయి ది. జూలై 30 న రాష్ట్రమంతటా "ఆహార సంక్షోభానికి, ధరల పెరుగుదలలనూ, వ్యతిరేకంగా సమ్మెతి ప్రదర్శనా స్థాయి, జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలూ, సభలూ జరపవలసిందిగా ప్రకటించింది.

రాష్ట్రంలో నీటి పారుదల సౌకర్యాలన్నిటినీ, సమగ్రంగా వినియోగించి, రైతులకు అందజేసే ఖరీఫ్ ఎరువులను పంపిణీ చేయడం కనీస కర్తవ్యమని ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ఇతర పార్టీల వారిని కలుసుకుంటుంది.

రష్యారాకెట్ వాహక జలంతర్గాముల పాటవం

కొసిగిన్ ప్రసంగం

మాస్కో, జూలై 24

ప్రపంచంలో యే మూలవున్నా శత్రు స్థావరాలపై సోవియట్ రాకెట్ వాహక జలాంతర్గాములు అతీతంగావుండలేవు అ టూ సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ ఈరోజు బాల్టిస్కు నగరంలో నౌకాదినోత్సవసందర్భంగా ఒక సభలో హెచ్చరించారు.

సామ్రాజ్యవాద రాజ్యాలు పరిక్రోత్త ప్రమాదకరమైన ఘర్షణ స్థావరాలను సృష్టి చేయకుండ తమ సదేశాంగ విధానంగా చేపట్టినవి. సోవియట్ దేశరక్షణను ఎటిషం చేయకోవడాన్ని మన ప్రభుత్వం తన ప్రధాన విధిగా గుర్తించుకూ వుంది. అనిఅయన చెప్పాడు.

పరిపంటల పోటీలో ముగ్గురు రైతులకు ప్రథమ ద్వితీయ బహుమతులు

న్యూఢిల్లీ, జూలై 24

1964-65 సంవత్సరానికి కేంద్రప్రభుత్వం నిర్వహించిన అఖిలభారత ప్రథమ పరిపంటల పోటీలో మహారాష్ట్రకు సంబంధించిన యిద్దరు రైతులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చాయి

నాగపూర్ జిల్లా మధాల్ గ్రామవాసి శ్రీ ఎ. కె. నిరుడికరికి ప్రథమ బహుమతి వచ్చింది. ఆయనకు కృషి ఎటిపి బిరుదు యిచ్చారు. ఆయన ఎకరంలో 3,860 కిలో గ్రాముల ధాన్యం పండించాడు

నాగపూర్ జిల్లా ఖ్రమేర్ తాలూకా సిరీ గ్రామవాసి శ్రీ డి. ఎ నాయక్‌కి ద్వితీయ బహుమతి వచ్చింది. ఆయన ఎకరానికి,340 కిలోగ్రాముల ధాన్యం పండించాడు.

మూడవ బహుమతి శ్రీ జె. నరీసాహెబ్‌కి వచ్చింది. ఈయన కిస్నూరుజిల్లా ఎమ్మిగనూరు వాసి.

ఈ పోటీలో ఆంధ్ర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, అండమాన్, నికోబార్ దీవులనుండి 8 మంది పాల్గొన్నారు.

సామాజ్యవాదులు చేసే ఆర్థిక సహాయం బ్లాక్ మయిల్ చేసేటానికే

అని డా॥ సుబ్బాయిడు

కరాచీ జూలై 24

అమెరికా వారు పదేపదే సహాయం, బెదరింపు లతో బెదిరుకోటానికి మాత్రమేనని ఇండోనేషియా విదేశాంగ మంత్రి డా. సుబ్బాయిడు నే దిక్కడ అన్నాడు.

డా. సుబ్బాయిడు జకార్తా నుంచి వారి సమాధానంతో కొట్టివేసి అన్నాడు.

అమెరికావారుగాని, మరే ఇతర సామ్రాజ్యవాదులుగాని తమ సహాయంద్వారా సహాయం పొందే దేశాల ఆర్థిక ఎటిషత పెరగాలని కోరుకోరు, అని ఆయన అన్నాడు.

పాకిస్తాన్ ప్రజలు తీసుకున్న దేశభక్తియుత వైఖరి అమెరికాలో క్రోధానికి కారణమందని, ఆ కారణంగానే పాకిస్తానకు చేసే సహాయాన్ని అమెరికా వాయిదా వేస్తున్నదని ఆయన చెప్పారు

'ఇన్నాళ్ళు వారు మిమ్మల్ని కక్షించాలని ప్రయత్నిస్తున్నారు' అని సుబ్బాయిడు అన్నారు.

అసియా - ఆఫ్రికా దేశాల ద్వితీయ మహాసభ ఆర్నోల్డ్ నవంబరు 5న జరగాలని పెక్కు దేశాలు కోరుతున్నాయని, ఆ ప్రతిపాదనను వ్యతిరేకించే ఏదేశాలైనా మహాసభకు దూరంగా వుండటం మంచిదని అన్నాడు.

మహాసభలో మలేసియా ప్రాతినిధ్యగురించి పత్రికా విలేకరులు ప్రశ్నకు సమాధానమిస్తూ మలేసియా ఆ మహాసభకు హాజరు కాబోదని తాను అనుకోవటం లేదని అన్నాడు. మహాసభ వాయిదా అనంతరం మలేసియాయే ఈ విషయంలో నిర్ణయాత్మకంగా ఉన్నదని అనుకున్నట్లు చెప్పాడు.

ఇంధనాల్ కాలేజీ విద్యార్థుల సమ్మె

కొన్ని పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల విరమణకు నిరసనగా

ఇందూర్, జూలై 24

తమ కళాశాలలో తత్వశాస్త్ర, సంస్కృత, చరిత్ర, రాజకీయ శాస్త్రంపోస్టు గ్రాడ్యుయేట్ విభాగాల్ని రద్దుచేయడానికి అధికారులు చేసిన నిర్ణయానికి నిరసన తెలియజేసేందుకు స్థానిక కళాశాల విద్యార్థులు 800 మంది నేటికి రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

కళాశాల విద్యాధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే, సోమవారం నాటికంటే ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించవలసిగలదని విద్యార్థి కార్యాచరణ సమితి నేడు తీర్మానించింది.

ట్యూషనుఫీజు, హాస్టల్ దుకుం మొదలైన మరికొన్ని సమస్యలు పరిష్కరించుకొనే స్థానిక టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు గూడా జూలై 27 నుండి సమ్మె చేస్తామని నోటీసు యిచ్చారు. వీరు ఎన్. సి. సి. క్షణ రద్దుచేయాలని కూడా డిమాండుచేస్తున్నారు.

ప్రమ్మాలు విరమించి, అధికారులు పాత పాఠ్యప్రణాళికా ప్రకారంగా వ్యవహరించాలని కోరుతున్నాము. న్యాయమైన యీ పద్ధతిని అనుసరించినందుకే మునిసిపల్ కార్మికులంతా బహిష్కారం నిలచి, ఆందోళన, పోరాటం చేయాలని అందుకు అందరూ సిద్ధంగా వుండాలని కోరుతున్నాము.

సంఘ విద్రోహశక్తుల ఎదురుగా దర్యాప్తుకొరకు

ఇద్దరు అధికారులతో కమిటీ

సంఘ విద్రోహశక్తుల ఎదురుగా దర్యాప్తుకొరకు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం తన ఆధ్వర్యంలో నియమించింది. ఆ కమిటీకి రాష్ట్ర ఆర్థిక కమిషనర్ బాలేశ్వర ప్రసాద్ అన్నాడు.

విశాలాంధ్ర మహోత్సవం :

దివి తాలూకాలో 75 కొత్త చందాదార్లు

ఒక్క చల్లపల్లిలోనే 40 మంది చేరిక

దివి జూలై 25

కృష్ణాజిల్లా దివి తాలూకా విశాలాంధ్ర మహోత్సవం సందర్భంలో యీ వర్షం 43 సంవత్సర చందాదార్లను, 32 అర్ధ సంవత్సర చందాదార్లను మొత్తం 75 చందాదార్లనుచేర్చడం జరిగింది. ఇందులో 61 మంది చందాదారులు వస్తూన్నారు. 475 లు విశాలాంధ్ర కార్యాలయానికి పంపించారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీయుతులు రావు నాగభూషణరావు, కంద్రప్రకాశరావు, దివి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దోనేపూడి దత్తు, మోపిదేవి వెంకటరమణ, అధ్యక్షులు శ్రీ కంఠమనేని అధ్యక్షులు శ్రీ అన్నపనేని వెంకటేశ్వరరావు, పూర్వాధ్యక్షులు శ్రీ రమణబాబు, వెంకటేశ్వరరావు చల్లపల్లి కమ్యూనిస్టు ప్రముఖులు శ్రీ రాయదుర్గాప్రసాద్, వక్కలగడ్డ పార్టీ కార్యకర్తలు శ్రీ యుతులు కొడాలి వెంకటసుబ్బారావు, దాసరి రాధాకృష్ణయ్య, తాతినేని శేషాద్రియ్యగారు దక్షిణంగా కడలి జూలై 23, 24 తేదీలలో చల్లపల్లి, వక్కలగడ్డ, అవనిగడ్డ మోదేపి గ్రామాలలో విశాలాంధ్ర చందాదార్లను చేర్చి దాదాపు 40 సంవత్సరం చందాదారులు, 23 అర్ధ సంవత్సరం చందాదార్లను మొత్తం 63 మంది చందాదార్లను ఆరు రోజులలో చేర్చారు. అందులో 55 చందాదార్లకు అప్పటికప్పుడే చందాలు వసూలయినవి. అంతకు పూర్వమే శ్రీ దోనేపూడి దత్తుగారు నిడుమోలు, దేవరకోట, బసవపూడి కార్యక్షేత్రం, నిడుమోలు, మంత్రిపాలెం గ్రామములలో చేర్చిన 7 గురు చందాదార్లతో యిప్పటికి మొత్తం దివితాలూకాలో 75 మంది చందాదార్లను చేర్చినట్లయింది.

యీమధ్యలో చల్లపల్లి అనుభవం చాలా ఉత్తేజకరంగా వుంది. ఒక్కరోజులో కట్టుకున్న 43 గురిలో 40 మంది చందాదార్లకు (42 సంవత్సరం, 18 అర్ధ సంవత్సరం,) చేరడం విశాలాంధ్ర ఉద్యమానికి ఎంతోవూపు నిచ్చింది. చల్లపల్లిలో డాక్టర్లంతా చందాదార్లుగా చేరారు. కాంగ్రెస్ వారితోసహా సగం మంది పార్టీసభ్యులు యీ చందాదార్లలో వుండడం విశేషం. క్రొత్త చందాదారు చేరడ వలన చల్లపల్లి విశాలాంధ్ర ఏజన్సీకి అగ్రం 1 నుండి 30 కాపీలు పెరిగాయి.

వక్కలగడ్డ 10 సంవత్సరాల 2 అర్ధ సంవత్సర మొత్తం 12 మంది చందాదార్లు చేరి అప్పటికప్పుడే రు 441 లు వెచ్చించారు.

యీమధ్యనే క్రొత్తగా వక్కలగడ్డలో 12 కాపీలతో ఏజన్సీ ఏర్పడింది. వక్కలగడ్డ పార్టీ కార్యకర్తలు చందా తమ గ్రామంలో చేర్పించడమేగాక దళంతోనాటు చల్లపల్లి వచ్చి చందాదార్లను చేర్చించడానికి ఎంతో చొరవతో ప్రశంసనీయమైన కృషిచేశారు.

జూలై నెలాఖరిరోజుగా మరొక 40 మంది చందాదార్లను చేర్చించడానికి కృషియత్నం చల్లపల్లి కామ్రేడ్ దోనేపూడి దత్తు, యూరెడ్డి బాలకృష్ణయ్య, దోనేపూడి దత్తు, యూరెడ్డి బాలకృష్ణయ్య, గుర్లపల్లి నర్సయ్య, కంచర్లపాలెం రామయ్య, బసవపూడి బాలకృష్ణ, పి జానకిరాజాగార్లు వ్యక్తిగతంగా బాధ్యతను తీసుకున్నారు.

గోవా సమస్యపై ఎన్నికలకు మైసూరు ముఖ్యమంత్రి సలహా

ఇచ్చినట్లు మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని వెల్లడి

బెంగుళూరు, జూలై 24

గోవా సమస్యను పర్యవసానానికి తిరిగి ఎన్నికలు జరపవలసిందిగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సలహా యిచ్చారని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ వినాయకరావు పాటిల్ నే దిక్కడ తెలియజేశారు. కాని ఆ సలహా మైసూరు ముఖ్యమంత్రి ఎక్కడ ఎప్పుడు యిచ్చినదీ మాత్రం ఆయన చెప్పలేదు.

మహారాష్ట్రలో గోవానువిలీనం చేయడానికి గోవా ప్రజలు తమ తీర్పును యిచ్చివరలోనే యిచ్చారనీ ఆదిశ్వాసంతోనేమహారాష్ట్రప్రదేశ్ కాంగ్రెసు గోవా తిరిగి ఎన్నికలు జరపాలని అంగాన్ని అంగీకరించలేదనీ పాటిల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విశాలిగనప్పటికీ యివ్వకపోతే. చిట్టచివరికి మహారాష్ట్ర కాంగ్రెసు కూడా తిరిగి ఎన్నికలు జరపడానికి అంగీకరించిందని ఆయన అన్నారు.

కాని ఫిర్యాదు కాంగ్రెసు నాయకులు యెప్పుడూ అటువంటి సలహా యివ్వలేదే మాట్లాడటం తనకు విచారం. విస్మయం కలిగిస్తున్నాయని ఆయన చెప్పారు.

తమ సలహాని తామే నిరాకరిస్తే, గోవాలో ప్రస్తుత పరిస్థితినే కొనసాగించాలని కోరడం, మైసూరు కాంగ్రెసు నాయకులు తాము చెప్పిన సలహాని తామే కాదని చెప్పడం తన మరేము కాదని ఆయన తెలియచేశారు. మైసూరు కాంగ్రెసు నాయకులు గోవా సమస్యపై పెద్ద వివాదాన్ని లేవదీస్తున్నారనీ అలా చేయడం తాము మొదట వేయబోయిన సలహాని మార్చేయడం తప్ప మరేమీకాదనీ, వారు ఆగ్రహంచేయడం తనకు దాశకరంగా వుందనీ ఆయన చెప్పారు.

గోవా సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కె. పి. పారికర్ మైసూరు ముఖ్యమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రికి వ్రాసిన ఒక లేఖలో కోరారు.

జరుగబోయే ఎన్నికల్లో డయ్యూ, డామన్ ప్రజలు కూడా ఎడుగు కలవడానికి వచ్చిందో తనకు తెలియదని, గుజరాత్‌లో వారు విలీనం కావడం తప్పదనీ, అందువేత ప్రధాన మంత్రి యీ విషయంలో తన ప్రకటన చేయాలనీ శ్రీ మెహతా తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్రలో గోవాని వెంటనే విలీనం చేయాలనీ కోరుతూ బెలాం విసాసి, కార్వార్, గోవాల నుండివచ్చిన ప్రతినిధులు ప్రధాన మంత్రి, హోం మంత్రిని రేపు కలుసుకుంటారు.

విఠల్‌రావు కుటుంబ సహాయనిధికి రు 25 లు విరాళం

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితిచే

అనంతపురం, జూలై 25

అనంతపురంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశము కార్యకర్తలకు శ్రీ విఠల్‌రావు మరణంవల్ల గాఢసంతాపాన్ని వ్యక్తం చేస్తూ తీర్మానించింది. విఠల్‌రావు కుటుంబ నిధికి రు 25 లు విరాళంగా నంపటానికి సమావేశం నిర్ణయించింది.

లనీ పిలరెండంలో ప్రత్యేక గోవా రాష్ట్రంగానే ఆశం కూడా చేర్చాలనీ కోరుతూ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి కి గోవా ఒక మెమొరాండం సమర్పించింది.

గోవాను మరో పది సంవత్సరాలవరకూ కేంద్ర పాలిత ప్రాంతంగా పరిగణించాలని లోగడ చేసిన నిర్ణయాన్ని మార్చవద్దని కూడా ఆ మెమొరాండంలో వారు కోరారు.

ప్రస్తుతం ఎన్నికలు జరపడంద్వారా గోవాని తిరిగి మహారాష్ట్రలో కలిపివేయడమే తప్ప మరేమీ కాదనీ, అనిర్ణయం ప్రజలకి న్యాయం చేకూర్చదనీ, ప్రస్తుతం గోవాలో అధికారంలో వున్న ప్రభుత్వాన్ని రద్దు పరచాలనీ ఆ మెమొరాండంలో కోరారు.

దక్క గోవాసంయుక్త సోషలిస్టు కాకా కాలేల్కర్ కాలూరాజు కలుసుకుని పై అభిప్రాయాలనే తెలియజేశారు.

గోవా విలీన సమస్యను వెంటనే నిర్ణయించాలనే తీర్మానాన్ని తాను ప్రవేశపెట్టబోతున్నట్లు మహారాష్

ముద్దాయివలె బోనులో నిలబడ బోతున్న కాంగ్రెసు పాలక పక్షం

కరువు, కొరతలపై శాసనసభలో చర్చలు తీవ్రంగా జరుగగల సూచన

హైదరాబాద్, జూలై 24

అధిక ధరలు, కిరోసిన్ కరువు వంటి సమస్యలతో సతమతమవుతున్న సామాన్యప్రజల ఇబ్బందుల్ని ఈనెల 26 వ తేదీనుండి ప్రారంభంకానున్న రాష్ట్ర శాసనసభ సమావేశంలోనట్యులు ఏమాత్రంప్రతిబింబించినా, ప్రభుత్వం ఇరుకున పడటం తప్పదు. ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్షంమీద ప్రజలు ఆశలు పెట్టుకోవటం అసంబద్ధం కాదు. ప్రజల ఆర్కాట్లకు కారణమైన అధికార పక్షాన్ని ఈ సమావేశంలో ముద్దాయిలాగా నిలబెట్టి ప్రతిపక్షం ప్రశ్నించటం ఖాయం.

నిజానికి కిరోసిన్ కరువు దేశంలో ప్రతి పట్టణాన్ని, గ్రామాన్ని పట్టుకు పీడిస్తున్నది. ఈ కరువు నివారణకు రాజధానిలో ప్రభుత్వం తర్వాత తీసుకున్న నివర్తిలో ఏమాత్రం మార్పు రాలేదు.

ఎరువుల కొరత

రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత తక్కువ విషయం కాదు. రాష్ట్రంలో వ్యవసాయానికి ఈ సంవత్సరం కనీసం 6 లక్షల టన్నులు ఎరువులు కావాలి. కాని ఇప్పటికి రాష్ట్రానికి కేంద్రం మంజూరు కేవలం 62 వేల టన్నుల ఎరువులు అందాయి.

ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యమయినాట్లు వెనుకబడాయి. దా కిరోసు ఎరువులయినా చేతినిండాలేకపోతే రుతుపవనాలు లేకపోతే మానె, గత సంవత్సరం మేరకయినా ఉత్పత్తి ఎలా జరగటం సాధ్యం?

ఉద్యోగుల కరువుభత్యం

ప్రభుత్వానికి తలనొప్పి కలిగించే మరో సమస్య ఉద్యోగుల కరువుభత్యం విషయం. మద్రాసులోలాగా తమకు కూడా కరువుభత్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 29 వ తేదీన జరపవలసి ముందు ప్రదర్శన జరపడానికి, స్ట్రీకరిక మెమొరాండం ఇవ్వడానికి రాష్ట్ర యస్. జి. వో.లు నిర్ణయించారు.

జీవనవ్యయం దినదినం పెరగటంతో పారిశ్రామిక కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రభుత్వమే తైత్రాసిక నిర్ణయాలను అమలు జరపక పోవటం కార్మికుల్లో మరింత ఆగ్రహాన్ని కలిగించడానికి దోహదంచేస్తున్నది.

ఈ సమస్యల మధ్య టిలోపాటు యూనివర్శిటీ భద్రం పరిరక్షణలువంటి ముఖ్యమయిన విలువలుకూడా సమావేశం ముందుకు రానున్నాయి. ఆంధ్ర యూనివర్శిటీ ఘటనల దృష్ట్యా ఈ విలువకు అధిక ప్రాముఖ్యతవుంది. ఆంధ్ర యూనివర్శిటీ వ్యవహారాల పరిశీలనకు హైకోర్టు జడ్జిని నియమించిన వగతి ఈ సందర్భంలో జ్ఞాపకముంచుకోవలసినది.

ముఖ్యమంత్రి ధీమా

మొత్తంమీద ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ధీమాతో వ్యవహరించే అవకాశం వుంది. ఆయనకు వ్యతిరేకంగా పెట్టిన ఎన్నికల పిటిషన్లను కొట్టివేయటం, గోదావరిపై రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్రం నిధులకు అంగీకరించటం, కొత్త ఉక్కు ఫ్యాక్టరీని విశాఖపట్నం విస్తరించాలని ఆంగ్లో-అమెరికన్ పెట్టుబడిదారులు పట్టుపట్టటం, రామగుండం విద్యుత్ కేంద్రం నిర్మాణం వంటి ప్రారంభకావటం, ఇందుకు కారణాలుగా పేర్కొనవచ్చును.

పోయినాడు, త్రైలింగ ప్రాజెక్టులు పనిని త్వరితం చేసే విషయమై నిష్ఠ దర్శకం తీసుకోవాలని పత్రికలు డిమాండు చేసే అవకాశం లేకపోలేదు.

